www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 8 ఏప్రిల్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలోని 204,205,207,208 నెంబర్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల పరిశీలన కార్యక్రమం స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఆ ప్రాంతంలోని బిట్ -1, రింగ్ రోడ్డు సెంటర్లలో సిపిఎం సభ్యులు ఇంటింటిని సందర్శించి ఓటరు జాబితాలోని ఓటర్ల పూర్తి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గం పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేస్తున్న నిరంతర ఉద్యమాలు, పోరాటాలను ఓటర్లకు వివరించారు. సాధించిన విజయాలను గుర్తు చేసి రానున్న ఎన్నికల్లో సిపిఎంను ఆదరించాలని కోరారు. సిపిఎం నగర నాయకులు కత్తి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు బి.పి.నరసింహులు, ఆయా ప్రాంతంలోని సిపిఎం శాఖ సభ్యులు పాల్గొన్నారు.



రైతుల కళ్లల్లో ఆనందం..!

రైతులు పండించిన పంటకు గిట్టు బాటు ధర లభించడంతో రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. ఖరీఫ్ పంట దాదాపు 70 శాతం కోతలు పూర్తి చేసుకొని, మంచి వెరైటీ రూ 23 వేల ధర పలుకుతోంది. ప్రభుత్వ ఆర్‌బికెలు మాత్రం కేవలం రూ 18,300 ధర నిర్ణయించడంతో అక్కడ ఎవ్వరు ఒక్క గింజ అమ్మడం లేదు. జిల్లా వ్యాప్తంగా 2.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇలాల ఉంటే జిల్లాలోని ప్రాజెక్టుల్లో చుక్కనీరు కని పించడం లేదు. రబీ పరిస్థితి ఏమిటనే విషయంలో రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయి. నేటి నుండి ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

- భారీగా పెరిగిన ధాన్యం ధరలు
- పుట్టి రూ .23 వేలు
- ప్రభుత్వ ఆర్‌బికెల్లో గింజకొనలేదు..
- రబీ అంధకారం..

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రైతులు గత ఏడాది గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధర రాకపోవడంతో దళారులకు ధాన్యం అమ్ముకొని కోట్లు రూపాయలు నష్టపోయారు. ప్రభుత్వం నిర్వహించిన రైతు భరోసా కేంద్రాల్లోనూ ధాన్యం అమ్ముకొని సకాలంలో నగదు రాక రైతులు అవస్థలు పడ్డారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరిగేషన్ అడ్వైజరీ బొర్డు (ఐఎబి) నిర్ణయం ప్రకారం జిల్లా వ్యాపితంగా 2.50 ఎకరాల్లో వరి సాగు చేశారు. సోమశిల ప్రాజెక్టు పరిధిలోపాటు, కాలువల క్రింద సాగు చేశారు. ప్రస్తుతం 70 శాతం కోతలు పూర్తి చేసుకున్నారు. నెల్లూరు మసూర, తెలంగాణా (సుగర్ లెస్) కెఎన్ఎం రకాలు సాగు చేశారు. ప్రభుత్వం మద్దతు ధర రూ 18,300 వరకు ప్రకటించింది. జిల్లా వ్యాపితంగా 560 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ గిట్టుబాటు ధర ప్రకటించి చినా ఏ ఒక్క రైతు ఆర్‌బికె వైపు కన్నెత్తి చూడలేదు. ఒక్క గింజ కొనుగోలు చేయలేదు. మిల్లర్లు, దళారులు. జిల్లాలో కల్లాల్లోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. పుట్టి మేలు రకం రూ 23 వేల వరకు ధర పలుకుతుంది. సాధారణ రకం రూ 18 వేల వరకు ధర ఉంది. దీంతో రైతులు మంచి ధర రావడంతో దళారులు, మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. వెంటనే నగదు చెల్లిస్తుండగా, గడువు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధర కన్నా ఎక్కువ ధర రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కలువాయి, వేజర్ల వంటి దూర ప్రాంతాల్లో కొంత నగదు తగ్గిస్తున్నారు. రావాణా ఖర్చులుండడంతో ఈ ప్రాంతాల్లో మాత్రం కాస్త ధర తగ్గినట్లు తెలిసింది. కోవూరు, సంగం, బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు తోపాటు అనేక మండలాల్లో కల్లాల్లోనే కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది కేవలం రూ 12 వేలు నుండి రూ నుండి రూ 17 వేల వరకు మాత్రమే ధర లభించింది. ఈ సీజన్‌లో ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది....



సంగం వద్ద ధాన్యం అమ్మకాలు జరుపుతున్న రైతులు

రబీ అంధకారం..

రబీ పంట విషయంలో రైతులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. ఇటీవల వర్షాలు ఆశాజ నంగా లేకపోవడంతో జిల్లాలోని ప్రధాన నీటి ప్రాజెక్టులు డెడ్‌స్టోరేజ్ కూడా పోయాయి. సోమశిల, కండలేరు తోపాటు అనేక ప్రాంతాల్లో సాగునీటి అవసరాలకు నీటి నిల్వలు లేవు. ఇప్పట్లో వర్షాలు వచ్చే పరిస్థితి ఉండదు.. అందుకే నేటి నుండి వ్యవసాయ అధికారులు ఆరుతడి పంటలు వేసు కోవాలని ప్రచారం చేయనున్నారు. రైతులకు సాగునీటి పరిస్థితులు వివరించి, చైతన్యం చేయనున్నట్లు వ్యవసాయ అధికారులు చెప్పారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సమిష్టి కృషి

ఎస్‌పి కె. ఆరిఫ్ హఫీజ్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు సమిష్టి కృషి చేయాలని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పోలీసు అధికారులకు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్‌పిగా ఆయన ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ విషయంలో సమిష్టి కషి, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమలు అవుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు అనుగుణంగా విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని పోలీసు అధికారులకు సూచనలు చేశారు.ఎలక్షన్ కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ, ఈవ్ టీజింగ్, నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకు విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు, టోల్ ప్లాజాల వద్ద నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్టకు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేయాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని, ఆయా ప్రాంతాలను అధికారులు తప్పక సందర్శించి, గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లు, నేర చరిత కల్గిన వారిని వెంటనే బైండోవర్ చెయ్యాలన్నారు. నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి సమయాలలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీలు చేపట్టాలని పోలీసు అధికారులకు హెచ్చరికలు చేశారు. గతంలో నేర చరిత్ర కలిగిన, జైలు నుండి విడుదలవుతున్న వారిపై ప్రత్యేక దష్టి సారిం చాలన్నారు. 112, ఎలక్షన్ సంబంధిత ఫిర్యా దులపై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమన్వయ సమా వేశంలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్)సిహెచ్. సౌజన్య, అడిషనల్ ఎస్‌పి.(క్రైమ్స్) ఎవిఆర్‌పిబి. ప్రసాద్, అడిషనల్ యస్.పి.(ఏఆర్) శ్రీనివాసరావు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి కె ఆరిఫ్ హఫీజ్



ప్రార్థనలు చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఇఫ్తార్ విందులో 'ఇంటూరి'

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని పెద్దపవనిలో మదరస - ఎ - ఖమ్ రున్నిసా మసీదులో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. తొలుత ముస్లిం సోదరులతో కలిసి దువా చేశారు.ఈ పవిత్ర రంజాన్ మాసంలో అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య, పఠాన్ హిదయతుల్లా, టెంకం హజరత్తయ్య, ఖాదర్ బాషా, షేక్ మా భాష, షేక్ కరీముల్లా, షేక్ రఫీ, చిన్న నాయబ్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం,జమీల్, సోంపల్లి మనోహర్ ఉన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు

ఆరోగ్యంపై అవగాహన అవసరమని పలువురు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుజబుజ నెల్లూరులోని జిల్లా పిఎంపి కార్యాలయంలో ఆదివారం, కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 'అందరికీ ఆరోగ్యం' అన్న కరపత్రాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా నారాయణ మెడికల్ గ్రూప్ ఏరియా జనరల్ మేనేజర్ చౌకచర్ల భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2024 దీమ్ "నా ఆరోగ్యం, నా హక్కు" అనే నినాదం విడుదల చేసిందన్నారు. పుట్టిన ప్రతి ఒక్కరికీ అవసరమైన ఆరోగ్య సేవలు, విద్య సమాచారం, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారము, నాణ్యమైన గహాలు, మంచి పని మరియు పర్యావరణ పరిస్థితులు, వివక్ష నుండి స్వేచ్ఛను పొందడం కోసం ప్రతి ఒక్కరికీ ప్రాథమిక మానవ హక్కు ఈ దీమ్ యొక్క ఉద్దేశమన్నారు. ప్రస్తుతం వేసవికాలంను దష్టిలో ఉంచుకొని పీ.ఎం.పీ, పి.హెచ్.పి అసోసియేషన్ "వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు" "వడదెబ్బ వలన సంభవించే మరణాలను అరికడదాం" అనే కరపత్రమును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



కరపత్రం ఆవిష్కరిస్తున్న వైద్యులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 6 వ వార్డుకు చెందిన పలు ముస్లిముల కుటుంబాలు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. నియోజకవర్గ ముస్లిం మైనారిటీ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో వార్డుకు చెందిన షేక్ అహ్మద్ బాషా, షేక్ ఖలీల్, షేక్ రసూల్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి షేక్ రూబీ, 15వ వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, 7వ వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- ఉలవపాడు : ఉలవపాడులో మండల ప్రజాపరిషత్ కార్యాలయం పక్కనున్న షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం చెన్నై పట్టణానికి చెందిన బొమ్మి స్వప్న రెడ్డి, విజయ్ కుమార్ వారి సౌజన్యంతో 150 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ జరిగింది. కోటిరెడ్డి గుంట గిరిజన సంఘం ,పాత రైల్వే రోడ్డు ,రిజరు కాలనీ చెందిన వద్దులు, మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. షిరిడి సాయిబాబా సేవాసమితి కమిటీ సభ్యులు వై.శ్రీరామ్, బాపూజీ ,షేక్ రుక్మద్దీన్, మైపాటి కార్తీక్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. పట్టణంలోని 31, 32 వార్డుల పరిధిలోని సాయి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, 32 వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, స్థానిక నాయకులు జమ్ము చైతన్య, చుంచు వేణు, ఓరుగంటి రామ్మూర్తి, పసుపులేటి రమణయ్య, మచ్చా మనోహర్, గుమ్మా శివ, రిటైర్డ్ వీఆర్వో సంగా పాండు రంగారావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు ముచ్చు రాజ్యలక్ష్మి, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.



వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని 1వ వార్డు జనార్దన్ కాలనీ నుంచి 10 కుటుంబాల వారు నాగళ్ల నారయ్య, చదలవాడ మహేష్ అధ్యర్యంలో ఆదివారం టిడిపిని వీడి వైసిపిలో చేరారు. కందుకూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్ సమక్షంలో లో చేరారు.



అసత్య ప్రచారం మానుకోవాలి

- టిడిపిలోనే కొనసాగుతాం..

-'వేమిరెడ్డి' దంపతులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : కొందరు వ్యక్తులు, సోషల్ మీడియా ద్వారా తాము టిడిపిని వీడి మళ్లీ వైసిపిలోకి వెళ్తున్నట్లు అసత్యపు వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఈ విధంగా ప్రచారం చేయడాన్ని మానుకోవాలని టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హితవుపలికారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తమకు ప్రజల్లో మంచి మద్దతు ఉందని, ఎక్కడకు వెళ్లినా పెద్ద ఎత్తున తరలివచ్చి ఆశ్వీరదిస్తున్నారన్నారు. కోవూరు నియోజకవర్గంలో ప్రశాంతిరెడ్డి, నెల్లూరు ఎంపిగా తాను విజయం సాధించబోతున్నామన్నారు. అందుకే కొందరు ఇలాంటి అసత్య ప్రచారం నిర్వహిస్తున్నా రన్నారు. తాము టిడిపి నుండే పోటీ చేస్తున్నామని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. జిల్లా వ్యాపితంగా తమను నమ్మి అనేక మంది టిడిపిలో చేరుతున్నారనానరు. ఎక్కడికెళ్లినా ఆదరణ బాగుందన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న వేమిరెడ్డి దంపతులు

గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం

కందుకూరు : పట్టణంలోని ఎస్ వి ఎస్ కళ్యాణ మండపంలో గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అందులో ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ వైద్యులు అధిక మంది పాల్గొన్నారు. ఇంటూరి రాజేష్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రాణదాతలని గ్రామీణ వైద్యులను కొనియాడారు. అంతేకాకుండా కరోనా టైంలో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎంతో మందిని కాపాడిన ప్రాణదాతలు గ్రామీణ వైద్యులని ఆయన తెలిపారు. తన కుటుంబం సైతం లెక్కచేయకుండా వందలాది కుటుంబాలకు వైద్యం చేయడం అంటే చాలా గొప్పతనమని తెలిపారు. స్వర్ణ తిరుమలరావు గ్రామీణ వైద్యుల అధ్యక్షులు గ్రామీణ వైద్యుల ఉపాధ్యక్షులు సింగయ్య గ్రామీణ వైద్యుల అధ్యక్షులు కే రామ రాఘవులు నరసింహారావు సుధాకర్. అనిల్ కుమార్ గంగోలు మాల్యాద్రి ఉన్నారు.



వామపక్షాలు, 'ఇండియా' కూటమికి సంపూర్ణ మద్దతు

ఎపి చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

వృత్తిదారులు, వెనుకబడిన తరగతుల ప్రజల కోసం అండగా ఉంటున్న వామపక్షాలు, భావ సారూప్యతగల గల పార్టీలకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఎపి చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో చేతి వృత్తిదారుల సంరక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నాయకులు కటికాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి బిసి ప్రధానమంత్రినని చెప్పుకునే నరేంద్ర మోడీ బిసిలకు, వివిధ రంగాల్లో ఉండే వృత్తిదారులకు చేసిందేమీలేదన్నారు. బిసిలను ఉద్ధరిస్తానని కనీసం కుల, గణణ కూడా చేయలేదన్నారు. 18 రకాల వృత్తిదారుల కోసం లక్ష రూపాయల రుణాలు ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటనలు చేసి విశ్వకర్మ కౌసల్య యోజన పథకం అనే పేరుతో వృత్తిదారులను ఆదుకుంటామని హామీలు చేసి విస్మరించారన్నారు. బ్యాంకుల నుంచి రుణాల పేరుతో కార్పొరేట్ శక్తులు తీసుకున్న లక్షల కోట్లు ఎగ్గోట్టినా ప్రభుత్వం స్పందించకపోగా రుణమాఫీ చేసిందన్నారు. చేతివత్తిదారులుగా ఉన్న, ఆర్థికంగా వెనుకబడిన తరగతలకు చెందిన వత్తిదారులకు బ్యాంకుల్లో 5% వడ్డీతో రుణాలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని సమర్థిస్తున్న వైసిపి, ఎన్డీఏలో భాగస్వామ్యపక్షాలైన బిజెపి, తెలుగుదేశం, జనసేన లాంటి రాజకీయ పార్టీలు బిసిలలో వెనుకబడిన తరగతుల వారికి, వృత్తిదారులకు రాబోవు ఎన్నికల్లో ఏమి సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. బిసిలకు, వృత్తిదారులకు అన్యాయం చేస్తున్న బిజెపి, తెలుగుదేశం ,జనసేన వంటి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వెనుకబడిన తరగతుల కోసం, వృత్తిదారుల కోసం, అండగా ఉంటున్న వామపక్షాలు, భావ సారూప్యత గల పార్టీల తరపున పోటీ చేస్తున్న వారికి సంపూర్ణ మద్దతు తెలపాలని వృత్తిదారులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర బడ్జెట్లో బిసిలకు కేటాయించిన వేలకోట్ల రూపాయలు నిధులు బిసిలకు, వృత్తిదారులకు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం వేరే వాటికి ఖర్చు పెడుతూ 56 కార్పొరేషన్లు 56 మంది ఛైర్మన్లు, 726 మంది డైరెక్టర్లను నియమించి బీసీలకు వృతి_దారులకు చేసిందేమీ లేదన్నారు. వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి చేతివత్తిదారునికి 50% సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలన్నారు. 50 సంవత్సరాలు వయసు నిండిన వత్తిదారులందరికీ వద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. వత్తిదారులందరికీ 300 యూనిట్లు వత్తి నిమిత్తం ఉచిత కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు చనిపోయిన వత్తిదారులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషన్‌గా అందజేయాలన్నారు. వడ్డెర సంఘం నాయకులు గుంజి కాసిం, వడ్డెర వత్తిదాల సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, ఉప్పు కష్ణవేణి, రేకులు గుంట అంకయ్య. నేరెళ్ల శ్రీనివాసులు. రజక వత్తిదారుల సంఘం నాయకులు రెట్టపల్లి కిష్టయ్య. వెంకటేశ్వర్లు కల్లుగీత కార్మిక సంఘం నాయకులు వెంకయ్య . పాముజుల శుభ కుమార్. చేనేత కార్మిక సంఘం. పొందేటి సురేంద్ర. ఎలాంటి జనార్ధన్ నాయకులు ప్రసంగించారు.



మాట్లాడుతున్న ఎం భాస్కరయ్య




సన్మానిస్తున్న నాయకులు

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ఆదివారం ఎపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎపిజిఈఏ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు బి.సుధాకర్‌రెడ్డి, పివిఎస్‌టి రాంప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శి వై. రమణారెడ్డి, జి.శ్రీనివాసులరెడ్డి హాజరై య్యారు. నాయకులు మాట్లాడుతూ నూతన జిల్లా కార్యవర్గ లక్ష్యాలు వివరిం చడంతోపాటు సంఘ సాధారణ కార్యక లాపాలను తెలియజేశారు. ఈ అంశాలతో పాటు తాలూకా స్థాయి సభ్యత్వ నమోదు, సభ్యత్వ రుసుము వసూలు గురించి తాలూకా అధ్యక్ష కార్య దర్శిలకు ప్రత్యేకంగా తెలియజేశారు. జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుగా ఎన్నికైన ఏనుగు రమణారెడ్డిని సన్మానించారు. జిల్లా సహాధ్యక్షులు డాక్టర్ అమరేంద్ర రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి చక్రవర్తి, జిల్లా కోశాధికారి సురేష్, పలువురు జిల్లా నేతలు, అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శి లు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :జడ్‌పి పిఎస్ దర్గామిట్ట పొదలకూరు రోడ్డులో 91 ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని వేదాయపాళెం ఇన్స్ పెక్టర్ వెంకట నారాయణ రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని జడ్ పి పి యస్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు గడిచిన ఆరు సంవత్సరాలుగా మినరల్, మజ్జిగ చలివేదంద్రను ఏర్పాటు చేసి పాదాచారుల దాహార్తిని తీర్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ క్రమంలో ఈ ఏడాది చలివేంద్రను ఏర్పాటు చేసి సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ పాఠశాలలో 10 వ తరగతి, 1990-91 వరకు విద్యనభ్యసించిన విద్యార్థులు 91 ఫౌండేషన్‌గా ఏర్పడి ఈ సేవలు చేస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు బోయళ్ల కృష్ణారెడ్డి తెలిపారు. ప్రస్తుతం రోజు రోజుకు వేసవి తాపం పెరుగుతోందని, కాబట్టి నగరంలో ఇటువంటి చలివేంద్రాలు అవసరమన్నారు. ఇటువంటి సేవాకార్యక్రమాలు చేయడానికి సహకరిస్తున్న మిత్రులందరికీ హదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి మంచి సేవాకార్యక్రమాలు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు.




న్యాయవాదులకు న్యాయం జరిగింది..

వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :తమ ప్రభుత్వంలోనే న్యాయవాదులకు న్యాయం జరిగిందని వైసిపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి న్యాయ విభాగం నేతృత్వంలో రామూర్తినగర్ లో ఆదివారం న్యాయవాదులు ఆత్మీయ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా స్థిరపడేందుకు లానేస్తం పథకం అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. నెల్లూరులో కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని విధాలుగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బ్రిటిష్ వారు ఉపయోగించిన కోర్టులను ఇప్పటికి ఉపయోగిస్తున్నామన్నారు. కోర్టుల సముదాయం నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం కృషజ చేస్తుందన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి నిధులు కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం న్యాయవాదుల పక్షాన నిలుస్తుందని చెప్పారు. చంద్రబాబు లాంటి వారు న్యాయ వ్యవస్థలు వంటి వాటిని తమకు అనుకూలంగా స్వార్థ పూరిత రాజకీయాల కోసం ఉపయోగించుకున్నారని అన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్, సిటి అభ్యర్థులు ఆదాల ప్రభాకర్ రెడ్డి,ఎండి ఖలీల్ అహ్మద్,జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేయర్ స్రవంతి పాల్గొన్నారు.వైసిపి న్యాయ విభాగం రుపొందించిన 'ఎన్నికల చట్టాలు, ప్రవర్తన నియమావళి' పుస్తకాన్ని విడుదల చేశారు. న్యాయ వాద వృత్తి అతి పవిత్రమైనదని చెప్పారు. పార్టీ న్యాయ విభాగ నాయకులు రామిరెడ్డి రోజారెడ్డి, ఉమా మహేశ్వరావు, సిద్ధన సుబ్బారెడ్డి, సురేంద్ర రెడ్డి, ధనపాల రమేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి



ప్రచారం చేస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

30వ వార్డులో ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు 16వ సచివాలయం పరిధిలోని 30వ వార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్, బుర్రా లక్ష్మీ దంపతుల కుమారుడు వెంకట సాయి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిశారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ బీసీ సెల్ జిల్లా ప్రెసిడెంట జాజుల కోటేశ్వరరావు ఆలయ చైర్మన్ రావుల కొలు బ్రహ్మానందం స్థానిక సచివాలయం బక్కమంతుల అశోకు శ్రీనివాసరెడ్డి ఇట్టా శంకర్ ఇంటూరు మల్లికార్జున జాజుల ప్రభాకర్ మేకన బోయిన కిరణ్ దేవరాజు శ్రీను ఎల్లావులు మురళి వైఎస్ఆర్ నేతలు గణేశం గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న , డి సీ హెచ్ మాలకొండయ్య,రావినూతల రాజు గేరా మనోహర్ నగల నారయ్య తానికొండ శ్రీను, చీమకుర్తి కష్ణారెడ్డి, చింతలపూడి సురేష్ మహిళా నాయకురాలు జాజుల రజిని జాజుల సాయి లక్ష్మి జాజుల లావణ్య గోగినేని నాగులు వెయ్యల వెంకటరమణయ్య ఉన్నారు.

పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు పంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పని చేస్తున్న మండూరి కోటయ్య (65)మాచవరం దగ్గర ఉన్న మన్నేరులో పడి మతి చెందినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ ఆదివారం తెలిపారు. గత వారం రోజులుగా మతిస్థిమితం లేకపోవడంతో ఎక్కడికంటే అక్కడికి నడుచుకుంటూ పోయి కనిపించకపోవడంతో ఆయన బంధువులు వెతుకులాడుతూ ఉండేవారు. ఆదివారం ఉదయం మన్నేరు బ్రిడ్జి కింద గుర్తు తెలియని మృతదేమం ఉన్నట్లు తెలియజేయడంతో పరిశీలించిన అధికారులు గుడ్లూరు పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికుడుగా పనిచేస్తున్న కోటయ్యగా గుర్తించినట్లు తెలిపారు



వాగులో ఉన్న మృతదేహం



ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి


రాష్ట్రంలో సుభిక్ష పాలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన అందించారని, ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ప్రజలంతా జగన్‌మోహన్ రెడ్డిని సిఎంగా గెలిపించాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కరటంపాడు, సాతానుపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. గడచిన ఐదేళ్లలో జగనన్న అందించిన సుభిక్ష పాలనను ప్రజలకు వివరించి మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే ఆ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మరిన్ని ప్రజా ఉపయోగకరమైన పనులు చేపడుతారన్నారు. ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదినే పింఛను అందించామని, దానిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు వలంటీర్ల వ్యవస్థ సేవలను అడ్డుకుని పింఛన్ దారులను కష్టాలకు గురిచేశారన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందజేశారని తెలిపారు. ఒక్క కరటంపాడు పంచాయతీ పరిధిలోని రూ.12.63 కోట్ల మేర డీబీటీ, నాన్ డిబిటి పథకాల ద్వారా అందజేసినట్లు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.22లక్షలు అందజేశామన్నారు. పంచాయతీ పరిధిలో 171మంది రైతులకు సంబంధించిన సుమారు 140 ఎకరాలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించామని వివరించారు. గత ఐదేళ్ల కాలంలో జగనన్న ఇంతటి సంక్షేమాన్ని అందించారని, రానున్న రోజుల్లో కరటంపాడు పంచాయతీకి చేయబోయే పనులను సైతం ఇప్పుడే తెలుపుతున్నామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, బస్ షెల్టర్ ఏర్పాటుతో పాటు పంట కాలువకు సిమెంట్ కాంక్రీట్ నిర్మాణం, శ్మశానానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తామని వివరించారు. సంక్షేమ సారథి జగనన్నను ఎదుర్కొనేందుకు ప్రతిపక్ష టిడిపి ఒక్కటే పోటీ చేయలేక ఒక సినిమా యాక్టర్‌ను ముందు తీసుకొచ్చారని, అతనితో కూడా పనికాదని తెలుసుకుని ఢిల్లీకి పరుగెత్తి టిక్కెట్లు అందించి మరీ పొత్తులు పెట్టుకున్నారని, ఇలా పార్టీల పొత్తులతో పడి ప్రజలతో పొత్తు మరచిపోయారని, వారిని ప్రజలందరూ చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. సంక్షేమాభివృద్ధి కోసం జగనన్న ప్రజలతో పొత్తు పెట్టుకున్నారని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలన్నారు. ప్రజలే ఆయన వారధులుగా మారి మరోమారు సారథ్య బాధ్యతలు అప్పగించాన్నారు. ఈ సందర్భంగా పలువురు వైసిపిలో చేరడంతో వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కరటంపాడులోని మస్జిదే అక్సాలో ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్ఎ మేకపాటి తొలుత ప్రత్యేక దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగానే రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, మండల రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సాన వేణుగోపాల్ రెడ్డి, బట్టేపాడు సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, పద్మా రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-సీతారామపురం



మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా శనివారం నెల్లూరుకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరురాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించి బహుమతిగా అందిస్తామని, వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తొలి కేబినెట్‌లో మేకపాటి కుటుంబానికి మంత్రి పదవి ఇవ్వాలని సిఎం జగన్మోహన్ రెడ్డిని కోరినట్లు తెలిపారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి



వింజమూరు మండలంలోని ఏ కిస్తీపురం, చింతలపాలెం, ఆరవీడుపల్లి, చంద్రపడియ, తొగటపాలెం, బుక్కాపురం ఎస్‌సి ఎస్‌టి కాలనీలలో, ఆదివారం పల్లెపల్లెకు కాకర్ల ఇంటింటి ప్రచారాన్ని కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె ప్రజలు బ్యాండ్ మేళం బాణసంచాలు పూలవర్షంతో ఘన స్వాగతం పలుకుతూ సురేష్ ఇంటింటి ప్రచారంలో ఆయనవెంట నడిచారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ పురిటిగడ్డపై మమకారంతో జీవితాల్లో వెలుగులు నింపేందుకు వచ్చానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండని కోరారు. కొన్ని జీవితాలు మారుస్తానని ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి మాత్రమే పల్లెల్లో కనిపిస్తుందని వైసిపి వల్ల ఒరిగిందేమి లేదన్నారు. గత 40యేళ్లుగా పాలిస్తున్న మేకపాటి కుటుంబం వల్ల ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉంది తప్ప ముందుకు పోలేదన్నారు. గత 40యేళ్ల క్రితం ఉన్న సమస్యలు నేటికీ అలాగే ఉన్నాయి తప్ప మార్పు రాలేదన్నారు. మార్పు కావాలంటే పెద్దల అజాతశత్రువు అపర భగీరథుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా, అదేవిధంగా ట్రస్టు ద్వారా ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న కాకర్ల సురేష్ అను తనను గెలిపించాలని కోరారు. ఏ మాత్రం పొరపాటు జరిగిన రాష్ట్రం అంధకారం అవుతుందని పిల్లల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయని, ఒకేఒక్క అవకాశం ఇవ్వండి మార్పు తీసుకొస్తానన్నారు. ఏ కిస్తీపురం పంచాయతీలో మాజీ సర్పంచ్ దాట్ల కృష్ణారెడ్డి సర్పంచ్ దాట్ల రమణారెడ్డిలో కలిసి కాకర్ల సురేష్ వెంట నడిచారు. అలాగే యూనిట్ ఇన్‌ఛార్జి పాములపాటి మాలాద్రి ఆధ్వర్యంలో చంద్రపడియ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం తోగటపాలెం బుక్కాపురం గ్రామాలలో ఆ గ్రామ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి దంతులూరు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు వనిపెంట హైమావతి, కాటం ప్రసన్న యాకసిరి భవాని, గణపం సుదర్శన్ రెడ్డి, భయపరెడ్డి కేశవులు రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు :



మండలంలోని పెదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, గ్రామ కమిటీ యూనిట్ విభాగ ఇన్‌ఛార్జి నాదెళ్ల రాజా, మండల నాయకులు, గ్రామ నాయకులు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మహిళలకు ప్రతినెలా రూ.1500, ప్రతి కుటుంబంలో పిల్లలకు అమ్మఒడి, రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం, బిసిలకు 50 సంవత్సరాలకే పింఛన్ సౌకర్యం, ప్రతి పింఛను రూ.4వేలకు పెంపు, అధికారం చేపడతానే ఇవన్నీ అమలు చేస్తామన్నారు. వాటితోపాటు స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, చంద్ర వెంకయ్య, జెడ్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వైస్ ఎంపిపి మధు, బాలగురవారెడ్డి, ముజ్జే లక్ష్మీనారాయణ, తాతపూడి లాభాన్, జి .పుల్లయ్య, భోగినేని శ్రీనివాసులు, వై.వెంకటేశ్వర్ రెడ్డి, పి.విజయభాస్కర్ రెడ్డి, రాయుడు, పెద్దిరెడ్డిపల్లి గ్రామ టిడిపి నాయకులు గురుస్వామి, భాస్కర్, పిచ్చయ్య, రమేష్ బాబు, చిన్న నాయిబ, తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రిటర్నింగ్ అధికారులకు, పోలింగ్ అధికారులకు వారధిలా సెక్టోరల్ అధికారులు అప్రమత్తంగా తమ విధులు నిర్వహించాలని, పోలింగ్ ముగిసే వరకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ సూచించారు. ఆదివారం ఉదయం ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల సెక్టోరల్ అధికారులకు పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ముందు, పోలింగ్‌రోజు సెక్టోరల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్‌లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమన్నారు. పిఒ, ఎపిఒ శిక్షణా కార్యక్రమాలకు సెక్టోరల్ అధికారులు తప్పకుండా హాజరై పర్యవేక్షించాలని, ఏవైనా సందేహాలు ఉంటే ముందుగానే నివృత్తి చేసుకోవాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా అది ప్రజాస్వామ్య వ్యవస్థపై



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

ప్రజలకు నమ్మకం తగ్గించేలా చేస్తుందని, అలా కాకుండా ప్రజల్లో వ్యవస్థపై విశ్వాసం కలిగేలా, ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అంకిత భావంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈవిఎం కమిషనింగ్ చాలా ప్రధానం

సెక్టోరల్ అధికారులు ఈవిఎం మేనేజ్‌మెంట్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఈవిఎం కమిషనింగ్‌పై పూర్తిస్థాయి అవగాహనతో ఉండాలని, బ్యాలెట్ యూనిట్లు అమర్చుకోవడం, అభ్యర్థుల పేర్లు, గుర్తులు జాగ్రత్తగా బ్యాలెట్ యూనిట్‌లలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈవిఎం బ్యాటరీ, పేపర్‌రోల్ పరిశీలించుకోవాలన్నారు. ట్రైనింగ్‌లో అన్ని రకాల ఫామ్స్‌ను ఎలా పూరించాలో పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు.

పోలింగ్‌కు ముందు 3 గంటలు చాలా కీలకం

మే 13 పోలింగ్ రోజున మాక్‌పోల్ ప్రక్రియపై పిఒలు, ఎపిఒలు అప్రమత్తంగా ఉండాలని, ఈ ప్రక్రియను సెక్టోరల్ అధికారులు పూర్తిగా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్‌కు ముందురోజే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోటే సిబ్బంది బస చేయాలని, తెల్లవారుజామున 4.30 గంటలకు నిద్రలేచి 5.30 గంటలకల్లా మాక్ పోలింగ్ నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు.

మే 8లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు వివరాలు తెలిపే స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అన్నారు. మే 8 నాటికి అన్ని ఓటరు స్లిప్పులను ప్రతి ఇంటికి అందించాలని, మిగిలిన స్లిప్పులను ఆర్ఒకు అందించాలన్నారు. మార్క్‌డ్ కాపీ, ఎఎస్‌డి (అబ్సెంటీస్, షిఫ్టెడ్, డెత్) జాబితాను తయారు చేసుకోవాలని సూచించారు.

అన్నిరకాల సర్టిఫికెట్లను పక్కాగా తయారు చేసుకోవాలి

అన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. ఏ చిన్న సమస్య ఏర్పడినా ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చూపాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందుగానే పూర్తి చేసుకునేలా సన్నద్ధం కావాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మధులత, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి



విశ్వ బ్రాహ్మణుల సేవాసంఘం మద్దతు టిడిపి కూటమికే అని జిల్లా అధ్యక్షులు ఆగర సుబ్రహ్మణ్యం ఆచారి పేర్కొన్నారు. ఆదివారం వింజమూరు మండలం లోని బొమ్మరాజు చెరువు సమీపంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయగిని ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ఉన్న సమస్యలపై అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ వచ్చామన్నారు. జిల్లా వ్యాప్తంగా తాము సేకరించిన విశ్వబ్రాహ్మణుల సమస్యలను ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్‌కు వివారించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలోనే విశ్వబ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందని అందుచేత తమ మద్దతు కూటమికేనన్నారు. కాకర్ల సురేష్ నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి తమ మద్దతు అని, వారి గెలుపునకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పేట విజయచారి, కోశాధికారి కె కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కేట్ కుమార్‌చారి, కార్యదర్శి పుత్తూరు రామకృష్ణ, యువజన అధ్యక్షులు ఎం.సుమన్, నగర అధ్యక్షులు చలక చర్ల పిచ్చయ్య, వింజమూరు అధ్యక్షులు లింగాల చెన్నయ్య ఆచారి, రామ్మోహన్ ఆచారి, ఆగరా సుబ్రమణ్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

సిద్ధం సభతో విపక్షాలు ఆందోళన

ప్రజాశక్తి-కావలి

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న సిద్ధం సభలు వైసిపి కార్యకర్తలు, నేతల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయని, ప్రతిపక్షాలు ఢీలా పడుతున్నాయని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కావలి పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని కావలిలో జరిగిన మేమంతా సిద్ధం సభకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి జయప్రదం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతిచోటా ప్రజాదారణ పెరుగుతోందని, దానిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలకు తొత్తులుగా పచ్చ మీడియా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తామని, పింఛన్లు తొలగిస్తామని, తమకు నచ్చిన వారికే పథకాలు ఇస్తామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారని ఆరోపించారు. టిడిపి అధినేత చంద్రబాబు హయాంలో చెప్పుకునేందుకు ఒక్క మంచి పని అయినా చేశారా అని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను నిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు. సిఎం జగనన్న రెండు పేజీల మేనిఫెస్టోను ప్రకటించి వాటిలో అన్ని హామీలను నెరవేర్చారని గుర్తు చేశారు. హామీలతో పాటు అదనంగా అనేక విప్లవాత్మక కార్యక్రమాలు అమలుచేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదిం చుకున్నారని వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, నాయకులు కనర్లపూడి నారాయణ, గంథం ప్రసన్నాంజ నేయులు, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి కామయ్య, మండలి కృష్ణారావు, అశోక్, ద్రోణాదుల వెంకట్రావు, అన్నపూర్ణ శీను, దాసరి శివాజీ, నాయబ్ రసూల్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, వేణు,అల్లూరు మండల నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయి, బీద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్‌కు మరమ్మతులు

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి వరికుంటపాడు



మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

మండలంలోని కృష్ణగాంధీ పురం ఎస్‌సి కాలనీలో తాగునీటి కేంద్రం మరమ్మతుల గురై కాలనీవాసులు పది రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం 7వ తేదీ ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురించిన తాగునీరు అందించండి సారూ.. కథనానికి స్పందన లభించింది. పంచాయితీ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకొని కాలనీవాసులతో మాట్లాడి, రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన మోటార్‌కు రిపేర్ చేయించి తాగునీటిని కాలనీవాసులకు సరఫరా చేశారు. దాంతో తాగునీటి ఇబ్బందులు తేరడంతో కాలనీవాసుల హర్షం వ్యక్తం చేశారు.

తక్కువ ఖర్చుతో వైద్య సేవలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న డాక్టర్ ఎమ్ వి రమణయ్య

జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శిరిడి సాయిరాం కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి దాదాపు 100 మంది ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి, రెండు నెలలకు సరిపడా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి రమణయ్య మాట్లాడుతూ ఆత్మకూరు పరిసర ప్రాంతాల ప్రజల కోసం వైద్యం కోసం బస్ ఛార్జీలు పెట్టుకుని నెల్లూరు రామచంద్రారెడ్డి హాస్పిటల్‌కు వచ్చి వైద్య సేవలు పొందుతారన్నారు. కొంతమంది కార్పొరేట్ వైద్యం కోసం నెల్లూరు వచ్చి ఎక్కువ మొత్తాన్ని వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకూడదనే ఉద్దేశంతో ఆత్మకూరులో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బిపి, సుగర్ వ్యాధులు తమ శిబిరంలో ప్రత్యేకంగా చూడబడుతుందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో బిపి షుగర్ వ్యాధులు చూస్తామని, ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. జన విజ్ఞాన వేదిక నాయకులు, షేక్ సంధాని, లక్కు కృష్ణ ప్రసాద్, హరికృష్ణ, మురళీకృష్ణ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

కావలి అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్ఎగా ఒక్క అవకాశం ఇస్తే, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం కావలి పట్టణంలోని 14వ వార్డులో ఆయన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. బాణాసంచా పేలుస్తూ, పూలవర్షం కురిపిస్తూ అభిమానులు సందడి చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు వింటూ పరిష్కార మార్గాలు చూపుతూ క్రిష్ణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వార్డులోని ప్రతి సమస్యను తీరుస్తానని హామీనిచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే 50 సంవత్సరాలు నిండిన వారికి రూ.4వేలు పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయన వివరించారు.



ప్రచారం నిర్వహిస్తున్న కావ్యక్రిష్ణారెడ్డి

వలంటీర్లను టిడిపి ప్రభుత్వం కొనసాగిస్తామన్నారు. కావలి ఎంఎల్ఎగా తనకు ఒక్క అవకాశం కల్పిస్తే కావలిని అభివృద్ధి చేస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. కావలి ఎంఎల్ఎగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

అన్నగారిపాలెం పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి భారీ ఎత్తున నాయకులు, వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, గోపాలపు నరసింహారావు, గోళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పులగం రామారావు, అన్నగారిపాలెం మాజీ సర్పంచ్ యెయ్యాల వెంకటేశ్వర్లు, అలహరి హనుమంతరావు, గుద్దేటి వెంకట వరప్రసాద్, వారి అనుచరులు, పాత హరిజనవాడ, యానాది సంఘం నుండి 43 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముస్లిం యువత టిడిపిలో చేరిక

బోగోలు మండలం విశ్వనాథరావుపేట గ్రామానికి చెందిన ముస్లిం యువత ఆదివారం టిడిపిలో చేరారు. కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో షేక్ అలీమ్, షేక్ ఖాజా రసూల్, షేక్ నౌషాద్, షేక్ నవీద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

'కృష్ణ చైతన్య'లో జాబ్ ఫెయిర్-2024

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా కాకూటూరులోని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కళాశాలలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ జాబ్ ఫెయిర్‌కు కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్.వి.కృష్ణ రెడ్డి, పి.రానా ప్రమోద్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ ఫెయిర్‌ను ప్రారంభించారు. జాబ్ ఫెయిర్‌లో సుమారుగా 550మంది విద్యార్థులు పలు కంపెనీల ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 150 మంది విద్యార్థులు పలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు ఆర్ వి కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రానా ప్రమోద్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు ఆర్ వి కృష్ణారెడ్డి, పర్వత రెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణచైతన్య కళాశాల నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో సుమారు 16కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. 155మంది విద్యార్థులు పలు కంపెనీలకు ఎంపికవడం అభినందనీయమని తెలిపారు. కొన్ని ఐటి రిలేటెడ్ కంపెనీలు మొదటి, రెండు రౌండ్లను పూర్తి చేసుకొని చివరి రౌండ్ ఫలితాలను మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని తెలియజేశామన్నారు. తమ కళాశాల నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఇంత ఎక్కువమంది ఒకేసారి ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే మారుమూల గ్రామాల నుంచి హాజరైన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ జాబ్‌ఫెయిర్‌లో ఉద్యోగాలు సాధించడం ఎంతో సంతోషకరమన్నారు. రాబోవు రోజుల్లో కూడా తమ కళాశాలలో ఇలాంటి క్యాంపస్ డ్రైవ్‌లు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్లు డాక్టర్ యు.మల్లికార్జునయ్య, టి.జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాద్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డి.భానుచంద్ర రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో టిడిపి మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు అధ్యక్షతన టిడిపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వైఫల్యం చెందారన్నారు. రూ.2.70వేల కోట్ల రూపాయలు నేరుగా అందరి ఖాతాలకు వేస్తున్నామని ప్రతిఒక్కరూ వైసిపికి ఓటు వేయాలని ముఖ్యమంత్రి అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు 89 లక్షల రేషన్ కార్డులు ఇవ్వగా వైసిపి ప్రభుత్వం వాటిని 69 లక్షలకు కుదించారని ఈరేషన్ కార్డులు తొలగించడానికి గల కారణాలను వైసిపి ప్రభుత్వం చెప్పాలన్నారు. టిడిపి హయాంలో రేషన్ కార్డు కలిగిన వారికి బియ్యంతో పాటు 8 రకాల సరుకులు అందజేశారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం బియ్యానికి పరిమితం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 5.65 వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ఉచితంగా ఇస్తే జగన్ ముద్రించిన కార్డులకు ఇస్తున్నారన్నారు. రైతు భరోసా కింద రైతులకు రూ.13500 ఇస్తామని చెప్పి, రూ.7500లు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం రైతులకు పిఎం కిసాన్ కింద ఇచ్చే రూ.6వేలు కలుపుకుని మొత్తం తానే ఇస్తున్నానని అనడం సిగ్గుచేటన్నారు. ఇలా పేదలను రైతులను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వక 70 పథకాలు రద్దయ్యాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమానికి 19శాతం నిధులు ఖర్చు చేయగా, వైసిపి ప్రభుత్వం 15శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కింద 16లక్షల మంది పేద విద్యార్థులకు అందించామని, జగన్ ప్రభుత్వం 9లక్షల మంది విద్యార్థులకు ఇచ్చిందన్నారు. మద్యం తయారు చేసే కంపెనీలకు విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అవినాష్ రెడ్డి, మిథున్‌రెడ్డి యజమానులుగా ఉండి విషపూరితమైన మద్యం తయారు చేసి పొట్లాదిమంది పేదల బతుకులతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మద్యం వ్యాపారంలో లక్షల కోట్లు దోచుకుంటున్నారన్నారు. బాబాయిని చంపిన వారినివెంట పెట్టుకొని



నాయకులతో ఆనం రామనారాయణరెడ్డి

తిరుగుతున్నారన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి జగన్ అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. అధికారాన్ని కాపాడుకునేందుకు ఒకసారి తండ్రిని మరొకసారి బాబాయ్ గుండెపోటు గొడ్డలిపోటు అని జగన్ చిత్రీకరించాడని ఎద్దేవా చేశారు. దోపిడి సామ్రాట్ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని సొంతచెల్లెలు ప్రజలకు నిజాలు తెలియజేసేందుకు బయల్దేరారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేసి మండల ప్రజలకుసాగుత్రాగునీరు అందిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద రూ.3వేలు, ఐదేళ్లలో యువతకు 20లక్షల మందికి ప్రయివేటు ప్రభుత్వంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ఇద్దరు ఆడబిడ్డలు ఉంటే రూ.30వేలు, ముగ్గురు ఉంటే రూ.45వేలు ఇస్తామన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు అందజేస్తామని, ప్రతి మహిళకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. 18యేళ్లు దాటిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.15వేలు చొప్పున 54 సంవత్సరాల వరకూ ఇస్తామన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. సబ్‌ప్లాన్ నిధులతో బీసీలను ఆదుకుంటామని, బలహీన వర్గాలవారికి 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, తనకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతకుమారి, వైసిపి నాయకులు రవీంద్రారెడ్డి, గిరినాయుడు శాఖమూరి నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపి నేతలతో సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

చెంచురామయ్య నగర్‌లోని చెంచలబాబు యాదవ్ అతిథి గృహంలో ఉదయగిరి మండలంలోని 17వ పంచాయతీల టిడిపి ముఖ్య నాయకులతో ఆయన సమీక్షించి నిర్వహించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసిగిజారిపోయారని విమర్శించారు. టిడిపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రతి గ్రామంలో ప్రజలు పెంచిన కరెంటు బస్సు ఛార్జీలు నిత్యావసర సరుకులు ఆకాశానంటుతున్నాయని, తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉదయగిరి నియోజక వర్గం అభివృద్ధి చెందాలని వలస నివారణ నిరుద్యోగ నిర్మూలన జరగాలంటే యువకులు సేవా మూర్తి టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్‌ను మెట్టప్రాంత తాగునీటి ప్రదాత పేదల ఆశాజ్యోతి నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్, షేక్.రియాజ్, ఓబుల్ రెడ్డి, నల్లిపోగు రాజా, కుమ్మిత రమణారెడ్డి, బ్రహ్మారెడ్డి, బొజ్జ నరసింహులు, నల్లిపోగు నరసింహ, చల్లగొలుసు రమణయ్య, అంబటి మస్తాన్, యువ నాయకులు చింతనబోయిన శివకృష్ణ, జల్సా యాదవ్, హరీష్ యాదవ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని గుడిపాడు పంచాయతీ, కొత్తపల్లి గ్రామానికి చెందిన పొలిమేరు నాగేశ్వర్ రెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, దుద్దుగుంట మాధవరెడ్డి, పొలిమేరు బాలిరెడ్డి, పొలిమేరు సుబ్బారెడ్డి, మొలక మాలకొండ రెడ్డి, దుద్దుగుంట తిరుపతిరెడ్డి, బుర్ర తిరుపతిరెడ్డి, పోలిమేరు మహేష్ రెడ్డి, గణేషన పిచ్చిరెడ్డి, లక్కీరెడ్డి లక్ష్మిరెడ్డి, బుర్ర వెంకటరెడ్డి, అట్లా కొండారెడ్డి, పొలిమేరు సుబ్బారెడ్డి, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి వీరితో పాటు మరో 30 కుటుంబాలు ఆత్మకూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆనం రామనారాయణరెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, మండల సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి, రాజోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి, పులిమి సుధాకర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు దేవరాల హజరత్తయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి..!

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

భానుడు భగభగమంటున్నాడు. దీంతో ఉక్కపోత ఉక్కిరిబిక్కిరిచేస్తోంది. వారం రోజులుగా ఎండ తీవ్రత ప్రతాపం పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఆదివారం వలేటివారిపాలెం మండలంలో ఉష్ణోగ్రత 43 డిగ్రీలకు చేరింది. ఎండ తీవ్రత కారణంగా మధ్యాహ్నం నుంచే ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారు తున్నాయి. వేసవి నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు ఎండ తీవ్రతో అవస్థలు పడుతున్న మహిళలు వద్ధులు చెట్లు సేద తిడుతూ శీతల పానియాలు తాగుతున్నారు. చిన్న పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.



మైపాడులో ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడు గ్రామంలో సర్పంచ్ సంగం వెంకయ్య, ప్రథమరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో 700మంది వైసిపి కార్యకర్తలతో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జొన్నవాడ ఆలయ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వైసిపి సంక్షేమ పథకాల కరపత్రాన్ని ప్రజలకు అందించి వివరించారు. అనంతరం సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. రాబోయే ఎన్నికలు పేదవారికి, పెత్తందార్లకు మధ్య జరగబోయే ఎన్నికలుగా పరిగణించారు. ఎంఎల్ఎగా ప్రసన్నకుమార్ రెడ్డిని, ఎంపిగా విజయసాయి రెడ్డినీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బట్టేపాటి నరేంద్ర రెడ్డి, పరందామి రెడ్డి, ఎస్కె షబ్బీర్ వెంకటేశ్వర్లు, కొరుటూరు ఎంపిటిసి శ్రీనివాసులు, లేటి సులమయ్య, గంపల ప్రకాశం, లేటి నరేష్, బచ్చల విజయ్, అక్కయ్యగారి బాబు, గోడ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపాలెంలో ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి మండలం తాళ్లపాలెం పంచాయతీలో ఆదివారం రాత్రి కూటమి అభ్యర్థి కావ్యా క్రిష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామగ్రామాన మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీనిచ్చారు. ఒక్క అవకాశం కల్పించి ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం



రూరల్లో ప్రచారం చేస్తున్న శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నెల్లూరు పార్లమెంటు టిడిపి కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ టిడిపిఅభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్, సర్వేపల్లి కాలువకట్టలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్ర బాబు నాయుడు ముఖ్యమంతి అయితే ప్రతి నెల రూ. 4 వేల పెన్షన్ లబ్ధి దారులకు ఇంటికొచ్చి అందజేస్తారన్నారు. ఎన్నికల్లో ఆదరించాలని కోరారు.

టిడిపిలో పలువురు చేరిక

నిరుపేదలకు అండగా టిడిపి పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి, నెల్లూరు నగర టిడిపి అభ్యర్థి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ గనిగుంట ప్రాంతంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తాళ్లపాక అనురాధ నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌లతో కలిసి ఆదివారం ఆయన పర్యటించారు. అనంతరం నగర్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో దార్ల వెంకటేశ్వర్లు వారి మిత్ర బందం పొంగూరు నారాయణ సమక్షంలో టిడిపిలో చేరారు.

46వ డివిజన్‌లో ప్రచారం..

అధికారంలోకి రాగానే...వ్యాపారస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునేలా వాతా వరణాన్ని కల్పిస్తామని...మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యాపారస్తులకి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ఆయన నెల్లూరు నగరం 46వ డివిజన్ మండపాలవీధిలో ఆదివారం పర్యటించారు. డివిజన్‌లోని విష్ణు అవతార్ బాబా రాందేవ్ ఆలయాన్ని సందర్శించారు. నారాయణకి ఆలయం లోని మార్వాడీలు ఘన స్వాగతం పలికారు.రానున్న ఎన్నికల్లో మీ అందరి సహకారం మాకు ఎంతో అవసర మని...సైకిల్ గుర్తుకి రెండు ఓట్లేసి... ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నారాయణ మార్వాడీలను అభ్యర్థించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ టి అనూరాధ, పాల్గొన్నారు.

వెంకటాచలం: సర్వేపల్లి నియోజకవర్గం వైసిపి ఐదేళ్ల పాలనలో కాకాణి గోవర్ధన్ రెడ్డి చేతుల్లో నిలువు దోపిడీకి గురైందని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. మండలంలోని చెముడుగుంట గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్, గుమ్మడి రాజా యాదవ్, బొమ్మి సురేంద్ర, దొడ్ల అశోక్, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయుడు, కుంచి శ్రీనివాసులు యాదవ్, బోనుబోయిన ప్రసాద్, భయ్యా కళాధర్, కుంకాల మల్లికార్జున్, గుర్రం ప్రసాద్, వెంపులూరు మస్తానయ్య ఉన్నారు.

కంటేపల్లిలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సూపర్ 6, శంఖారావం అనే కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి, జనసేన నాయకులు చేపట్టారు. వారు ఇంటింటికెళ్లి కరపత్రాలు పంపిణీచేశారు. నాయకులు ఆస్తోటి నాగరాజు,ఆస్తోటి రవికుమార్,కుని రత్నం,గంపా సుబ్రహ్మణ్యం, గంపా సుబ్రమణ్యం ,గంపా పెంచలయ్య,నాము వెంకయ్య,అల్లాడి వెంకటేష్, ఆస్తోటి బాలాజీ,మద్దెల భానుప్రకాష్,నేతగాని గోవర్ధన్,మద్దెల నాగరాజు,మాలపాటి హర్షచక్రం అనిల్,కూని కార్తిక్ , ఆస్తోటి అవినాష్,కనపర్తి ప్రియంత్,మద్దెల ప్రవీణ్ ఉన్నారు.



నగర నియోజకవర్గంలో..



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పోలీస్ కవాతు

ప్రజాశక్తి - నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధబలగాలు (సి ఐ ఎస్ ఎఫ్), స్థానిక పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి నగరంలో ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ పి కె. ఆరీఫ్ హాఫీజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా, ఓటర్లకు ధైర్యం, చైతన్య వంతులను చేయుటకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఎస్ పి పర్యవే క్షణలో, సిఐ సమక్షంలో చిన్నబజార్, కలిగిరి, ఉలవపాడు స్టేషన్ పరిధిలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించా మన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-అనంతసాగరం

టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం ప్రజాగళం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి డిఎన్ఎలోనే శవ రాజకీయం ఉందన్నారు. వైసిపి రాక్షస పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. మే 13న ఓట్ల సునామీ రాబోతుందని కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. హత్యా రాజకీయాలతో రాష్ట్రం భ్రష్టు పట్టిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన టిడిపి ప్రభుత్వానికి ఓటు వేయాలన్నారు. హత్య రాజకీయాలను ప్రేరేపిస్తున్న వైసిపి ప్రభుత్వం కావాలా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే చంద్రబాబు కావాలనా అని ప్రజలను ప్రశ్నించారు. జరగబోయే ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మమైనవని ప్రజలకు తెలియజేశారు. బెయిల్‌పై ఉన్న పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి ఒకవైపు, రాష్ట్రంలో రోడ్లు వేయకుండానే టోల్ గేట్లు పెట్టి రూ.150 కోట్లు ప్రజాధనం దోచుకున్న ఎంఎల్ఎ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఆత్మకూరు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేశామన్నారు. సోమశిలకు రెండు లైన్ల రోడ్డుకు రూ.25 కోట్లు ఖర్చుపెట్టి వేశామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధు మృతి తీరని లోటు

ప్రజాశక్తి-బిట్రగుంట



బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు చీకుర్తి మధు అనారోగ్యంతో ఆదివారం మృతి వాకర్స్ అసోసియేషన్‌కు తీరని లోటు అని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శశి కుమార్, గౌరవ అధ్యక్షులు ఎ కె సుందర్ రాజ్, కుందుర్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చీకుర్తి మధుకు ఆరోగ్యం సరిలేక అతి చిన్న వయసులోనే ఇలా జరగటం మనందరికీ బాధగా ఉందని, ఎంతో ఉత్సాహంగా వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్‌తో గానీ, బయట ఫ్రెండ్స్ తో గానీ సరదాగా ఉండేవాడని తెలిపారు. ఈ సందర్భంగా బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పిల్లి జీవన్ కుమార్, సత్యనారాయణ, జనార్ధన్, మన్నం శ్రీనివాసులు, ప్రభాకర్, బత్తుల రవిచంద్ర, సుధాకర్, చప్పిడి రవి, శేఖర్ బాబు, బర్నాడ్, రామయ్య, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, బోగోలు జర్నలిస్ట్ యూనియన్ సంఘం సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, మిత్రులు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మధు మృతదేహానికి ఎంఎల్ఎ రామిరెడ్డి నివాళులు

బోగోలు పంచాయతీ గొల్లపాలెంకు చెందిన చీకుర్తి మధు అకాలంగా మృతి చెందడంతో ఆయన మృతదేహానికి కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకుర్తి మధు మృతి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని పేర్కొన్నారు. బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎలక్షన్ కన్వీనర్ రామచంద్ర కిషోర్, సీనియర్ నాయకులు మాల్యాద్రి, మాచర్ల, అంకులయ్య, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ప్రముఖ వ్యాపారవేత్త రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు వేలూరు జయచంద్ర నాయుడు సహకారంతో సంయుక్త సేవాసంస్థ ద్వారా నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో 53 మంది నిరుద్యోగ యువతకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఆదివారం సంయుక్త నృత్య కళా నిలయంలో సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. జయచంద్ర నాయుడును సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య నిపుణులు డాక్టర్ పి.శ్రీధర్, రోటరీ క్లబ్ సభ్యులు విష్ణు, నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు వెంకారెడ్డి, సంయుక్త సేవాసంస్థ సభ్యులు బుర్లా.రఘుకుమార్ రెడ్డి, ఎమ్.అజిత్ బాబు, ఎమ్ వి ఎన్ ప్రసాదరావు, షేక్.ఖాదర్ భాషా, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, ఎమ్.చంద్రశేఖర్, పి వి సాయితేజ, విజయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వై.కిరణ్ కుమార్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. కంప్యూటర్ శిక్షణ యువతకు ఎంతో అవసరమన్నారు. దాతలు ముందుకు వస్తే శిక్షణలోనే ట్యాలీ కోర్సు ఇవ్వాలనుకుంటున్నామన్నారు.





జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంట పంచాయతీకి చెందిన 20మంది నాయకులు ఆదివారం నెల్లూరు నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పుకొని జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య సిద్ధు ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై అభిమానంతో జనసేన పార్టీలో పలువురు చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వాళ్ళందరికీ తగిన గుర్తింపు ఇచ్చి గౌరవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కావలి రూరల్ జనసేన అధ్యక్షుడు తిరుపతి స్వామి, బోగోలు మండల అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్, దగదర్తి మండల అధ్యక్షుడు దామా నాగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.